# ప్రభుత్వంపై
# 'శక్తి' దావా 18-8-1988

రంపచోడవరం, ఆగస్టు 17 (న్యూస్‌టుడే) ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల సేవా కార్యకలాపాలు నిర్వహిస్తున్న 'శక్తి' సంస్థకు ప్రభుత్వపరంగా పనులు అప్పగించవద్దని జారీ అయిన ప్రభుత్వ ఉత్తరువులను 'శక్తి' సంస్థ హైకోర్టులో సవాలు చేసింది. ఈ ఉత్తరువులు జారీచేసిన సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ కార్యదర్శి శ్రీ పి.వి.స్వామి మీద, ప్రభుత్వం మీద హైకోర్టులో పిటీషన్ దాఖలుచేసింది. 'శక్తి' సంస్థపై వచ్చిన ఆరోపణలలో నిజం లేదని అధికారులు ధృవీకరించినందున, తమ సంస్థకు పనులు ఎందుకు అప్పగించరాదో తెలియచేయవలసిందంటూ 'శక్తి' ప్రభుత్వాన్ని కోరింది.